## క్లుప్తంగా

### రామప్పలో ఎమ్మెల్యే చెన్నమనేని పూజలు



**వెంకటాపురం(ఎం):** మండల పరిధిలోని రామప్ప దేవాలయాన్ని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ మంగళవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్‌లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం శాలువాతో సన్మానించి ఆశీర్వచనం అందించారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ ద్వారా తెలుసుకుని ఆనందం వ్యక్తం చేశారు. రామప్ప శిల్పకళ అద్భుతంగా ఉందని ఆయన కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. వారి వెంట టూరిజం, దేవాదాయ, పురావస్తు శాఖల సిబ్బంది ఉన్నారు.

### పురావస్తు శాఖ అధికారుల సందర్శన

సాక్షి ఎఫెక్ట్..

**వెంకటాపురం (ఎం):** మండల పరిధిలోని చారిత్రాత్మక రామప్ప దేవాలయంలో ప్రాకారగోడ నిర్మాణ పనులు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయని మంగళవారం సాక్షిలో 'అధికారుల ఇష్టారాజ్యం' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన కేంద్ర పురావస్తుశాఖ అధికారులు రామప్పను సందర్శించారు. దక్షిణం వైపు నిర్మిస్తున్న ప్రాకారగోడ నిర్మాణ పనులను కేంద్ర పురావస్తుశాఖ ఇంజనీర్ కృష్ణ చైతన్య, డ్రాఫ్ట్ మెన్ కనకరాజు, ఆర్కలాజికల్ జిల్లా అధికారి మల్లేష్ పరిశీలించారు. నిట్ రిపోర్టు ప్రకారం ప్రాకార గోడ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.

### పనుల పరిశీలన



**ఏటూరునాగారం:** మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న మన ఊరు–మన బడి పనులను సర్పంచ్ ఈసం రామ్మూర్తి మంగళవారం పరిశీలించారు. నిర్మాణాలు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఈ విషయంపై ఏఈఈ లక్ష్మణ్‌తో ఫోన్‌లో మాట్లాడి సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాడు. ఆయన వెంట జూనియర్ అసిస్టెంట్ రాములు, రంజిత్, బాబా, సిబ్బంది పాల్గొన్నారు.

### ట్రై సైకిల్ పంపిణీ



**భూపాలపల్లి రూరల్:** జిల్లాలోని మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు జాడి రాజయ్యకు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ భవేష్ మిశ్రా బ్యాటరీ ఆపరేటర్ ట్రైసైకిల్‌ను పంపిణీ చేశారు. దివ్యాంగుడు జాడీ రాజయ్య కొన్ని రోజులుగా తన తండ్రి అంకయ్యతో కలిసి కలెక్టర్ కార్యాయంలో ప్రజావాణిలో బ్యాటరీ సైకిల్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. స్పందించిన కలెక్టర్ ప్రత్యేకంగా బ్యాటరీ సైకిల్ తెప్పించి రాజయ్యకు అందించారు. తమ బాధను చూచి చలించి బ్యాటరీ సైకిల్‌ను ఇప్పించిన కలెక్టర్‌కు దివ్యాంగుడు రాజయ్య, అతడి తండ్రి అంకయ్యలు కృతజ్ఞతలు తెలిపారు.

### ఎల్‌ఓసీ అందజేత

**మల్హర్:** మండలంలోని నాచారం గ్రామానికి చెందిన సామల లత అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతుంది. దీంతో వైద్య ఖర్చుల కోసం బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్, పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధును కోరగా సీఎం సహాయ నిధి ద్వారా రూ.2.50 లక్షల ఎల్ఓసీని మంజూరు చేయించాడు. ఈ మేరకు మంథనిలో పుట్ట మధు ఇంటి వద్ద ఎల్ఓసీ పత్రాన్ని కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

### పోస్టర్ ఆవిష్కరణ

**మహాముత్తారం:** పుట్టలింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 20న మంథనిలో నిర్వహించే మెగా జాబ్‌మేళాను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్వచర్ల రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జాబ్‌మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఏడోవ తరగతి నుంచి పీజీ విద్యార్థుల వరకు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ మండల కమిటీ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి ఉన్నారు.

# అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి



ఏటూరునాగారం: ర్యాలీని ప్రారంభిస్తున్న సీఐ రాజు, ఎస్సై రమేష్



మంగపేట: రాజుపేటలో ట్రస్టు చైర్మన్ నాగరమేశ్ ఆధ్వర్యంలో..

**ఏటూరునాగారం:** అమరవీరులను స్ఫూరిగా తీసుకోవాలని సీఐ రాజు, ఎస్సై రమేశ్ అన్నారు. చైతన్య యూత్, ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో అమరవీరులను స్మరించుకుంటూ సినిమా థియేటర్ నుంచి గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. అమరవీరుల ఆత్మశాంతించాలని రెండు నిమిషాలు పోలీసులు, యూత్‌సభ్యులు, ప్రెస్‌క్లబ్ సభ్యులు నివాళులర్పించారు. అనంతరం సీఐ, ఎస్సై మాట్లాడుతూ.. పుల్వామా దాడిలో నెలకొరిగిన 40 మంది వీర సైనికుల త్యాగాలను వృథా కానీవ్వమన్నారు. దేశం కోసం ప్రతి ఒక్కరూ సైనికుడిగా మారాలన్నారు. యువత దేశ రక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అఫ్జల్‌పాషా, యూత్ సభ్యులు కార్తీక్, దీన బాంధుస్వామి, మధు, అజహర్, కత్తెర శ్రీనివాస్, విజయ్, మహేందర్, గడ్డం వినయ్, వహిద్, జాస్తి శ్రీకాంత్, వెంకట్రావు, ప్రెస్‌క్లబ్ సభ్యులు ప్రభాకర్, ప్రభాకర్, శ్రీనివాస్, సత్యం, లకుమయ్య, శంకర్, శ్రీను, రమేష్, రాజేష్, కిరణ్, శేఖర్, నాయకులు నర్సయ్య, రాధాకృష్ణ, ఖాజాపాషా, సర్దార్, చంద్ర బాబు పాల్గొన్నారు.

**మంగపేట:** మండలంలోని రాజుపేటలో శ్రీ రామకృష్ణ సేవాట్రస్టు చైర్మన్ బాడిష నాగరమేశ్ ఆధ్వర్యంలో జమ్ముకాశ్మీర్‌లో పుల్వామలో ఉగ్రమూకాలు జరిపిన దాడిలో అమరులైన భారత జవాన్లను స్మరించుకుంటూ మంగళవారం రాత్రి కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజుపేటలో ఏటూరునాగారం–బూర్గంపాడు ప్రధాన రోడ్డుపై అమర జవాన్లకు నివాళులర్పించి ర్యాలీ తీశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ నాగరమేష్ మాట్లాడుతూ.. 2019 ఫిబ్రవరి 14న శ్రీనగర్ జాతీయ రహదారిపై జరిగిన ఉగ్రమూకల దాడితో 40 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. దేశంకోసం ప్రాణాలర్పించిన అమరవీరులైన జవాన్ల త్యాగాన్ని ఎప్పటికి మరిచిపోలేమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వైస్ చైర్మన్ బాడిష నవీన్, సభ్యులు, యూత్ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ములుగు రూరల్:** పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన జవాన్లకు జిల్లా కేంద్రానికి చెందిన సన్ రైజర్స్ పాఠశాల విద్యార్థులు నివాళులర్పించారు. ఈ మేరకు మంగళవారం జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాజు మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన జవాన్ల ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విభజన హామీలు అమలు చేయాలి



మాట్లాడుతున్న మల్లికార్జున్

**ములుగు రూరల్:** రాష్ట్ర విభజన హామీలైన గిరిజన యూనివర్సిటీ, రైల్వేకోచ్, బయ్యారం ఉక్కు పరిశ్రమలను అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవన్లో సరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని కమలాపురం రెయాన్స్ ఫ్యాక్టరీని పునరుద్ధికరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. అంగన్‌వాడీ టీచర్ల, ఆశలను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బండి నర్సయ్య, కుమ్మరి సాగర్, నాసర్, రవి, గోపి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలస్థాయి సైన్స్ టాలెంట్ టెస్టు



టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్న రాజేష్‌కుమార్

**మంగపేట:** మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్(ఎఫ్‌పీఎస్‌టీ) ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి సైన్స్ టాలెంట్ టెస్టు పోటీలను మండల ఇన్‌చార్జ్ ఎంఈఓ రాజేష్‌కుమార్ మంగళవారం ప్రారంభించారు. పోటీలలో మండలంలోని పలు పాఠశాలలకు చెందిన 08, 09 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. టాలెంట్ టెస్ట్ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానంలో రాజుపేట పాఠశాల విద్యార్థులు అర్జున్ జ్ఞానదీప్, హరీష్‌నాగేంద్రగుప్త, తృతీయ స్థానంలో మల్లూరు పాఠశాల విద్యార్థిని జ్యోతిక నిచిచారు. విజేతలకు మంగపేట జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం మేనక, ఎఫ్‌పీఎస్‌టీ మండల కన్వీనర్ నాగేందర్ బహుమతులను అందజేసి అభినందించారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానంలో ప్రతిభ కనబర్చిన విజేతలు జిల్లా స్థాయిలో జరిగే సౌన్స్ టాలెంట్ పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు. ఉపాధ్యాయులు క్రాంతి, సత్యనారాయణ, ఆనంద్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# బాలల హక్కులపై అవగాహన





అవగాహన కార్యక్రమంలో గ్రామస్తులు

**వెంకటాపురం(కె):** మండల పరిధిలోని జిల్లా కాలనీలో కాఫెడ్ స్వచ్చంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కులపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామస్తులకు, చిన్నారులకు బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బరలగూడెం సర్పంచ్ నర్సింహామూర్తి, అంగన్‌వాడీ టీచర్ సమ్మక్క, కాఫెడ్ స్వచ్చంధ సంస్థ కోఆర్డినేటర్ హనుమంతు, కామేష్, పద్మ, ప్రశాంత్, నరేష్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

# గ్రంథాలయానికి స్థలం కేటాయింపు



గోవింద్‌నాయక్‌కు స్థల ప్రతాన్ని అందజేస్తున్న తహసీల్దార్

**ఎస్ఎస్ తాడ్వాయి:** మండల కేంద్రంలోని గ్రంథాలయానికి శాశ్వత భవన నిర్మాణం కోసం రెవెన్యూ అధికారులు స్థలం కేటాయించారు. ఇటీవల గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ కలెక్టర్ కృష్ణా ఆదిత్యను కలిసి గ్రంథాలయ భవనం పాఠకులకు అసౌకర్యంగా ఉందని భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ శ్రీనివాస్ స్థలాన్ని కేటాయించి స్థల పత్రాలను గోవిందర్‌నాయక్‌కు మంగళవారం అందజేశారు. పాఠకుల కోసం కోరిన వెంటనే స్థలాన్ని కేటాయించిన కలెక్టర్‌కు గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

**వెంకటాపురం(కె):** మండలంలోని తానిపర్తి గ్రామానికి చెందిన శ్యామల రమేశ్ ఇల్లు ఇటీవల షార్టు సర్క్యూట్‌తో కాలిపోయింది. దీంతో బాధిత కుటుంబానికి ఆలుబాక జిల్లా పరిషత్ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మంగళవారం రూ.13,500 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, జయరామ్, నర్సింహారావు, సంతోష్, ప్రసాద్, ఇమ్రాన్, మురళి, నాగలక్ష్మి, దేవేంద్ర, భీమా తదితరులు ఉన్నారు.

**సేవా భారతి ఆధ్వర్యంలో..**

శ్యామల రమేశ్ కుటుంబానికి సేవా భారతి వరంగల్ విభాగం ఆధ్వర్యంలో రూ.10,000ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో హరీష్ భరద్వాజ్, కిషోర్, సతీష్, వేల్పూల ప్రసాద్, గుద్దేటి రాజు, జగన్ తదితరులు ఉన్నారు.

# వైద్యశాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ



సైకిల్ ర్యాలీ ప్రారంభిస్తున్న సర్పంచ్ యామిలి

**వెంకటాపురం(కె):** మండల కేంద్రంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో సైక్లోరిబ్ డే సందర్భంగా సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ చిడెం యామిలి ప్రారంభించారు. విద్యార్థులు యోగా చేయటం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. శ్వేత, జ్యోతి, వైద్య సిబ్బంది భారతి, పార్వతి, ఉషా, కుమారి పాఠశాల హెచ్ఎం సుజాత, తదితరులు ఉన్నారు.

# ఉట్నూరు ఐటీడీఏ ముట్టడికి తరలిరావాలి

**ఎస్ఎస్‌తాడ్వాయి:** ఈ నెల 20న నిర్వహించ తలపెట్టిన ఉట్నూరు ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి ఆదివాసీలు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశంలో వాల్మీకి బోయ, ఖాయితీ లంబాడతో పాటు మరో 11, కులాలను షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) జాబితాలో చేరుస్తూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం లంబాడీలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించకుండా వారిని ఓటు బ్యాంకు కోసం వాడుకుంటుందన్నారు. ఆదివాసీలు సాగుచేస్తున్న భూములకు షరతులు లేకుండా హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్‌కు ఓటమి తప్పదు



ములుగు రూరల్: మాట్లాడుతున్న భాస్కర్‌రెడ్డి





వెంకటాపురం(ఎం): మాట్లాడుతున్న సురేష్

**ములుగు రూరల్:** రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో ఓటమి తప్పదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున ప్రజా గోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మాన్‌సింగ్‌తండాలో మంగళవారం కార్నర్ మీటింగ్ నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బంగారు తెలంగాణగా మారుస్తానని ప్రగల్భాలు పలికిన సీఎం కేసీఆర్ తన కుటుంబాన్ని బంగారు మయం చేసుకున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు, మూడెకరాల భూమి, రైతు రుణమాఫీ, ఇంటికో ఉద్యోగం ఇస్తానని ప్రజలను మోసం చేసి గద్దె నెక్కారని ఆరోపించారు. రాష్ట్రంలో గొప్పగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఉదర గొడుతున్న ప్రభుత్వం కరెంటు బిల్లులు, బస్ చార్జీలు, పెట్రోల్ ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తుందని దుయ్యబట్టారు. ప్రజలు ఓటు హక్కును ఆయుధంగా వాడుకుని రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కృష్ణవేణి నాయక్, మండల అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్‌యాదవ్, కొత్త సురేందర్, రాయకంటి పరమేశ్వర్, బాలాజీ, సంతోష్, మోహన్, నవీన్ పాల్గొన్నారు.

**రానున్న రోజుల్లో బీజేపీదే అధికారం**

**వెంకటాపురం(ఎం):** రాష్ట్రంలో రానున్న రోజుల్లో బీజేపీదే అధికారమని ఆ పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి సురేష్, మండల అధ్యక్షుడు జవహర్‌లాల్ అన్నారు. మండలంలోని లింగాపూర్‌లో మంగళవారం ప్రజాగోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో నిరంకుశ, కుటుంబ పాలన, అవినీతి పాలన రాజ్యమేలుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి తెలంగాణ ప్రజలను ఇబ్బందులకు గురిచేసి మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. నాయకులు మార్త సమ్మయ్య, వెంకటేష్, భద్రయ్య, రవి, రాజు, రఫీక్ పాషా, బొల్లెబోయిన వీరాస్వామి, లాలుప్రసాద్, వైనాల గణేష్, వెనాల రమేశ్, కుమారస్వామి, సారయ్య, వినోద్ కుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### ఫొటోల బహూకరణ



కలెక్టర్‌కు అమ్మవార్ల చిత్రపటాన్ని అందిస్తున్న కమిటీ సభ్యులు

**కన్నాయిగూడెం:** మండలంలోని ఐలాపూర్‌లో ఫిబ్రవరి 1 నుంచి 4 వరకు జరిగిన సమ్మక్క–సారలమ్మల జాతర ఫొటోలను జాతర కమిటీ అధ్యక్షుడు మల్లెల రవి, సభ్యులు జిల్లాలోని అధికారులకు మంగళవారం బహూకరించారు. కలెక్టర్ కృష్ణ ఆదిత్యకు, ఐటీడీఏ పీఓ అంకిత్‌కు అందించి జాతరకు అన్ని విధాలుగా సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెసా గ్రామ కార్యదర్శి ఆలెం నాగేష్, యుత్ అధ్యక్షుడు సురేష్, తదితరులు మల్లెల శివ, మధు, భాస్కర్, తిరుపతి, చొక్కారావు, వినోద్, తదితరులు పాల్గొన్నారు

### పాత్రాపురంలో 'కంటి వెలుగు'



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

**వెంకటాపురం(కె):** మండల పరిధిలోని పాత్రాపురం గ్రామంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ మాట్లాడుతూ.. గ్రామంలో ఇప్పటి వరకు 612 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 117 మంది కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వైద్య శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం



వాలీబాల్ కిట్లు అందజేస్తున్న పోలీసులు

**మంగపేట:** క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఏటూరునాగారం సీఐ రాజు అన్నారు. మండలంలోని కొత్తమల్లూరు, రేగులగూడెం గ్రామాలకు చెందిన వాలీబాల్ క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. యువత శారీరక దృఢత్వానికి మేలు కలిగించే క్రీడలపై మక్కువ చూపాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటు సమాజానికి ఉపయోగపడే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో స్నేహపూర్వక క్రీడా పోటీలలో పాల్గొంటు ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఎస్సై తాహెర్‌బాబా, ఏఎస్సై అబ్బయ్య, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్‌వైర్ చోరీ



పగిలి పోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

**కాటారం:** మండలంలోని గంగారం, దామెరకుంట గ్రామాల శివారులోని పంట పొలాలకు సమీపంలో గల మూడు ట్రాన్స్‌ఫార్మర్లను దుండుగులు పగలగొట్టి కాపర్ వైరును దొంగిలించిన సంఘటన సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, ట్రాన్స్‌కో ఏఈఈ మేఘనాథ్ తెలిపిన వివరాల ప్రకారం గంగారంలో రెండు ట్రాన్స్‌ఫార్మర్లు, దామెరకుంట శివారులోని మల్లారం గల ఒక ట్రాన్స్‌ఫార్మర్‌కు అర్ధరాత్రి సమయంలో దుండగులు కర్రల సహాయంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ట్రాన్స్‌ఫార్మర్లను గద్దెలపై నుంచి కిందకు నెట్టి వాటిని పగలగొట్టి కాపర్‌వైర్ తీసుకెళ్లినట్లు తెలిపారు. మూడు ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి సుమారు 120 కిలోల కాపర్ వైర్ అపహరణకు గురైనట్లు విలువ సుమారు రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఉంటుందని ఏఈఈ పేర్కొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. కొంత కాలం క్రితం ఇదే తరహాలో మండలంలో భారీగా కాపర్‌వైర్ చోరీ జరగగా పోలీసులు దుండగులను పట్టుకొని కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. కాపర్‌వైర్ దొంగతనంపై విచారణ జరుపుతున్నామని త్వరలోనే పట్టుకోవడానికి కృషి చేస్తామని, రైతులు అప్రమత్తంగా ఉండాలని సీఐ రంజిత్‌రావు, ఎస్సై శ్రీనివాస్ సూచించారు.

### గ్రామసభ తీర్మానం ప్రకారం వీడీసీ ఇవ్వాలి

**మంగపేట:** మండలంలోని చేపట్టే అభివృద్ధి పనులకు పంచాయతీ కార్యాదర్శులు, ప్రత్యేక అధికారులు సమక్షంలో పెసా గ్రామ సభలు నిర్వహించి తీర్మానం మేరకే వీడీసీ ఇవ్వాలని ఆదివాసీసేన మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టే సీసీరోడ్ల నిర్మాణం, అభివృద్ధి పనులకు గ్రామ పంచాయతీ అధికారులు పలు పార్టీల నాయకులతో కుమ్మక్కై పెసా గ్రామ సభలు నిర్వహించకుండానే వీడీసీ తీర్మానాలు ఇస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే కొందరు పంచాయతీ అధికారులు గ్రామసభ నిర్వహించకుండా వీడీసీలు ఇచ్చారని వెంటనే వాటిని రద్దు చేసి పెసా గ్రామసభ తీర్మానం ప్రకారంగా ఇవ్వాలన్నారు. లేని పక్షంలో ఆదివాసీ సేన ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో, నిరసన ర్యాలీలు చేపడతామన్నారు. సమావేశంలో ఆదివాసీ సేన మండల కార్యదర్శి కల్తి రామ కృష్ణ, ఉపాధ్యక్షులు కారం కృష్ణ, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.